
# మనసు చెప్పిన కథ



కొలూరి రవీంద్ర - త్రివిక్రమ్

ఆ ఇంటి పైభాగానికున్న కిటికీ అద్దం—


చత్వారం కళ్ళజోడులా 'వైపర్' చెడి పోయిన కారుగ్లాస్‌లా, వాననీళ్ళకు తడుస్తూ, మసగ్గా వుంది

బయట—

మెరుపులు చీకటితో యుద్ధం చేస్తూ, మధ్య మధ్య సింహగర్జన చేస్తున్నాయ్ చీకటి గాయాలనుండీ స్రవిస్తున్న శ్వేతరుధిరంలా— జోరున వాన "ఈ సృష్టినంతా జలమయంచేసి గానీ శాంతించను" అనే ఆవేశం నిండిన వాన.

అచ్యుతరావ్ చేతి గడియారం చూసు కున్నాడు

టిక్కు టిక్కు మంటూ మెల్లగా కదుల్తున్న ముళ్ళు—ఎనిమిది గంటల కాలాన్ని చూపే ప్రయత్నంలో వున్నాయి కసిగా పిడికిలితో అరచేతిమీద గ్రుద్దుకున్నాడు




ఖచ్చితంగా ఎనిమిదింటికి తను అరవింద ఇంట్లో వుంటానని మాట ఇచ్చాడు.

కానీ—వాన వాన వాన.

అరవింద ఇల్లు మూడు మైళ్ళ దూరానే వున్నా, ఆ క్షణంలో అదే మూడు యోజనాల్లా అనిపిస్తోంది.

అస్థిమితంగా పచార్లు చేశాడు.

టేబుల్ మీద అందమైన ఫ్రేములో, అరవింద నవ్వు మరింత అందంగా వుంది.

పక్కనే ఫ్లవర్ వాజ్ లో అందమైన ప్లాస్టిక్ పూలు.

ఒక్క క్షణం ఆగిపోయేడు.

అరవింద .

ప్లాసిక్ పూలు .

ఈ రెంటి మధ్యా ఏదో అవినాభావ సంబంధం కన్పించింది. అరవింద అసలు పేరు అది కాదు!

ఆమె అందాన్ని రెట్టింపు చేసుకోవటానికి వాడే ఖరీదైన 'కాస్మోటిక్స్' లాగే, పేరుకూడా అలంకరించుకున్నదే.

ఆ అలంకారం చేసింది తనే.

ఆమె ఎప్పటికీ పసివాడని దేవలోకపు పారిజాతంలా కన్పిస్తుంది కానీ, నిజానికి ఇహలోకపు ప్లాస్టిక్ పువ్వే!

అది 'జెన్యుయినిటీ' కాదు.

భ్రమే!

కానీ—మనిషికి ఒక్కోమాటు భ్రమల ద్వారా కలిగే థ్రిల్ వాస్తవంలో కలగదు అందుకే

తేలిగ్గా మనిషిని భ్రమల్లోకి లాక్కువెళ్ళగల మత్తు పదార్థాల్ని ఆశ్రయించటం!

అచ్యుతరావ్ కి నవ్వొచ్చింది.

'యస్—తనకిప్పుడు కావాల్సింది రియాలిటీ కాదు భ్రమ! ఫాంటసీ పసిపిల్లలకే కాదు, ఒక్కోమాటు ఆ రీతో అలమటించే పెద్దవాళ్ళకి రిలీఫిస్తుందేమో!'

'ఐ వాంట్ మెంటల్ రిలీఫ్'—

అంతరంగంలోంచి గొంతు చించుకుని నిశ్శబ్దంగా అరిచాడు.

"ఐ వాంట్ రిలీఫ్ "—ఈ మాటు పైకే అనేశాడు.

ఎదురుగా బీరువాలోంచి 'బ్లాక్ నైట్' నవ్వుతూ "అయామ్ హియర్ ఫర్ యూ " అన్నాడు స్వాగతిస్తూ.

మరుక్షణం అతని చేతులు 'బ్లాక్ నైట్' గొంతు పుచ్చుకున్నాయి.

మిగతా క్షణాల్లో — 'బ్లాక్ నైట్' అతని అంతర్లోకాల్ని వెతుకుతూ సునాయాసంగా,

మంచుమీద బంతిలా జారిపోయాడు.

ధమనుల్ని చేరుకుని, ఎక్కడో ఊర్ధ్వంగా కూర్చున్న వున్నతమైన విచక్షణమీదకి దండెత్తి అక్కడున్న తెల్లని వెలుగుమీద చీకటి విర జిమ్మి నల్లని దేహంతో వికటాట్టహాసం చేశాడు.

అచ్యుతరావ్‌కి అప్పుడు కాస్త శాంతనిపిం చింది.

మెదడులోని అలజడి, ఆందోళన శాంతించి, శరీరం బరువు తగ్గినట్లనిపించింది.

ఇప్పుడు మళ్ళీ గాజు కిటికీలోంచి బయటకి చూశాడు.

వాన అతనికి భయం కలిగించలేదు.

"ఐ కెన్ గో నౌ" అనుకుంటూ, హేంగర్ నుండీ 'రెయిన్ కోట్' తీసుకున్నాడు.

మరి కొద్ది నిముషాల్లో అతను వీధిలో నడుస్తున్నాడు.

నిజానికి అతనొక్కడే ఆ సమయంలో వీధిలో నడుస్తున్నాడు. రోడ్డుమీద దీపాలు వెలగటం లేదు.

చీకటిలోంచే వెళ్తున్నాడు.

నెత్తిమీద 'క్యాప్' గాలికి ఎగిరిపోయేలా వుంది. గట్టిగా అదుముకుని 'హుక్ రోప్'ని గడ్డం క్రిందకి లాగేడు.

జల్లుతో మొహం తడిసిపోతూ, మత్తుని వదలగొడుతోంది.

వెంట కొద్దిగా 'బ్లాక్ నైట్'ని తెచ్చుకో నందుకు తనని తాను నిందించుకున్నాడు.

రోడ్డుమీద ఆరంగుళాల ఎత్తున నీళ్ళు ప్రవ హిస్తూ, బూట్లని తడిపేస్తూ చికాకు కల్గిస్తు న్నాయ్.

"ఈ జోరున కురిసే వానలో స్కూటరేం కదుల్తుంది? యింకా నయం తెచ్చాను కాదు "

అంతలో నీళ్ళు చిమ్ముకుంటూ, దెయ్యం కళ్ళలాంటి దీపాల్తో కళ్ళు చెదరగొడ్తూ వెళ్ళిందో కారు.

"నాట్ ఈవెన్ ఏ టాక్సీ " గట్టిగా విసు క్కున్నాడు.

"మూడుమైళ్ళు—మై గుడ్ హెవెన్స్! నేనేమయినా సోల్జర్‌నా మైళ్ళకొద్దీ నడవటా నికి... " నడుస్తూనే అనుకున్నాడు.

అరవింద విసుగ్గా గడియారం చూసుకుం టుందేమో

"టైమ్ ఈజ్ టైమ్. "

అతని అడుగులు పీటికి ఎదురీదుతూ, వేగంగా గమ్యం చేరేందుకు తపిస్తున్నాయ్.

o o o

అరవింద తపనగా వీధిలోకి చూస్తోంది. కిటికీలోంచి కన్పిస్తున్న బజారువీధి, వీధిలా లేదు.

రాత్రికి తలస్నానం చేయిస్తున్న వానలో - విడిపోయిన నల్లటి జడపాయలా వుంది, వీధి !

"ఈరోజు అచ్యుతం రాడా?" ఈ ప్రశ్న ముల్లులా మనసుని గుచ్చుతోంది. ఆ మన సులో మరి కొన్ని ముళ్ళు గుచ్చుకుంటు న్నాయ్

"నీకి జన్మకి పెళ్ళిగీత లేదా? నువ్వసలు పుట్టింది ఆడపుట్టుకేనా? నేను మనశ్శాంతిగా చావటం కూడా నీ కిష్టంలేదా? ఎందుకు నా కడుపున పుట్టావ్? ఏ జన్మలో చేసిన పాపమో నువ్వు?"

—ఇంత వాడిగల ముళ్ళు గుచ్చగలిగింది ఒక్క కన్నతల్లే!

తల్లి ఉత్తరం వస్తేనే అరవిందకి అంప శయ్యమీద వెన్నువాల్చిన ట్లనిపిస్తుంది.

'తన ఊపిరితోబాటు నా ఊపిరి కూడా పోతేగానీ అమ్మకి మనశ్శాంతి లేదు.'

నిట్టూర్చింది అరవింద.

పెళ్ళి—పెళ్ళి—పెళ్ళి!


బలిపశువులా నాన్నచేత నానా హింసలుపడ్డ తల్లికెలా బుద్ధిలేదో—తనని గూడా బలిపశు వుగా మారమని శపిస్తోంది.

అమ్మ ఆజ్ఞానుసారం పెళ్ళి చేసుకున్న పెద్దక్క జీవితం గురించి కడవలకొద్దీ కన్నీళ్లు కుమ్మరించే అమ్మ తనని కూడా ఆ పంకి లంలో, ఆ వూబిలో మునిగి చచ్చి పొమ్మం

## (వి) చిత్ర విజ్ఞానం

ఫిన్‌లాండులోని చర్చిల ముందు బిచ్చగాళ్ళ కొయ్యబొమ్మ లున్నాయి। ప్రతి కొయ్య బొమ్మకి ఓ చిన్న రంధ్రం వుంది. చర్చికి వెళ్ళే వాళ్ళు యీ రంధ్రంలో చిల్లర డబ్బులు వడే స్తారు. ఈ విధంగా పోగయిన డబ్బు బీదసాద లకు, అనాథ శరణాలయాలకు అక్కడ ఉప యోగపడుతున్నది.

కొయ్య హుండిలలో నిధులు సేకరించడం రోమన్ కాథలిక్కులు పదహారవ శతాబ్దానికి పూర్వమే ప్రారంభించారట। ఐతే మన దేశం లోని దేవాలయాల ముందు కనబడే హుండీలు ఏ కాలం నాటివో మనకి తెలియదు।



టుంది.

తన ఊహలూ, ఉద్దేశ్యాలూ తోటి ఆడ దానికి సానుభూతి కలిగిస్తాయేమో నన్న భ్రమతో మనసు విప్పితే—గాలి మనిషని గేలి చేశారు. వాళ్ళు నీతిగల ఆడవాళ్ళట పిటీ!

ఎంత మోసగాడు అయినా మగవాడే నయం !

మగవాడు చెయ్యగలిగిన పెద్ద మోసం పెళ్ళితో ఆరంభమౌతుంది. 'పెళ్ళి' అను తాడు లేకపోతే, మంత్రగాడి చేతిలో 'మాయ దండం' లేనట్లే!

అందుకే తను అవివాహితగా ఉండి పోతుంది. అదే తన నిర్ణయం!

అంటే అర్థం యోగినికాదు.

భోగినీ కాదు.

తనకు నచ్చిన ఒక్క వ్యక్తినే నమ్ముకుని జీవనయాత్ర సాగిస్తుంది. ఆ వ్యక్తే అచ్యుతం!

అచ్యుతం తనని పూర్తిగా అర్థం చేసు కున్నా నన్నాడు.

చేసుకున్నాడనే నమ్మకంతో తన జీవితం లోకి అతన్నాహ్వానించింది.

వాట్ హేపెండ్?

అచ్యుతం యీ వానకి బద్ధకించాడా?

ఈ రాత్రికి రాడా?!

○ ○ ○

హోరున గాలి మనిషిని ఊపేస్తోంది.

ముందుకి వెళ్ళాలని చేసే ప్రయత్నాన్ని పరిహసిస్తూ పడదోస్తోంది.

బంగాళాఖాతం గుండె మళ్ళీ బ్రద్దలయిం దేమో!

సముద్రుడి కడుపు చీల్చుకుని తుఫాను పుట్టిందేమో. ఈ గాలీ, వానా చూస్తూంటే అచ్యుతానికి అలాగే అన్పిస్తోంది.

'ఈరోజు అరవింద యింటికి చేరుకో గలనా' అనుకున్నాడు దిగులుగా.

చీకటి అతని దిగులుని వెయ్యిరెట్లు పెంచి భయంగా మార్చేసింది.

ఈ ఎలక్ట్రిక్ దీపాలు గాలికి విరుచుకు మీద పడతాయేమో హఠాత్తుగా కరెంటు తీగెలు తెగి మెడకి పాశాల్లా చుట్టుకుని ప్రాణం తీస్తా యేమో

అది మామూలు రాత్రిలా లేదు.

రుద్రుడు సంచరించే అర్ధరాత్రిలా, ప్రళ

యానికి నాందిగీతాలు కటువుగా పలుకుతున్న ప్రకృతిలా వుంది.

పోను, పోను అచ్యుతం గుండె బలహీన మౌతోంది.

కాళ్ళు నీరసపడుతున్నాయ్

అలాగే శక్తి కూడదీసుకు నడుస్తున్నాడు.

○ ○ ○

"అచ్యుతం ఎప్పుడూ నీకే కట్టుబడి ఉంటా డనుకోకు ఈ సంఘంలో అతనికో స్థానం వుంది. దాన్ని నిలబెట్టుకునే తాపత్రయంలో మరో ఆడదాన్ని పెళ్ళి చేసుకుంటే నువ్వే మౌతావ్?"—ఆత్మ ఎదురుతిరిగింది. అరవింద తాపీగా జవాబిచ్చింది—

"ఏమీ కాను! ఎంత వాన కురిస్తే కొండ కరుగుతుంది? నా నిర్ణయాలు పూలు కాదు వాడిపోవటానికి మంచుముద్దలు కాదు కరిగి పోవటానికి కఠిన శిలలతో నిండిన కొండలు నా ఊహలే వాటి శిఖరాలు ."

అంతరాత్మ పరిహాసంగా నవ్వింది.

"పిడుగు తాకినా, మెరుపు వళ్ళు విరుచు కున్నా, మబ్బు కన్నీరు కార్చినా, మొదట ఒడి పట్టేది శిఖరమే!"

తలుపు తడ్తున్న శబ్దం ఊహల్ని చెదర గొట్టేసింది.

గబగబ వెళ్ళి తలుపులు తీసింది, అరవింద.

వానదేవుడిలా, మంచుయతిలా, నీళ్ళోడు తున్న బట్టలతో నిలబడి వున్నాడు అచ్యుతం!

ఆమె నిజంగానే అరవింద అయిందా క్షణంలో?

○ ○ ○

"మనలాంటి వాళ్ళు లోకంలో ఎవరన్నా వుంటారంటావా?" అచ్యుతం మాటలకి అర వింద నవ్వి—"మనలాంటి వాళ్ళం మనమే!" అంది.

"నువ్వా మాట అంటావని తెలుసు నాకు.. నువ్వు అపార్థం చేసుకోనంటే ఒక విషయం చెప్పదల్చుకున్నాను " అచ్యుతం ఆగేడు.

"పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నావ్ కదూ?" సీరియస్‌గా అడిగింది.

అచ్యుతం క్షణం మౌనంగావుండి అన్నాడు "నీది మామూలు బుర్రకాదు ఇన్సూర్ చెయ్యాల్సిన బుర్ర "

తను అంతరాత్మ ముందు ఓడిపోయినందుకు బాధనిపించింది అరవిందకి. అంతరాత్మ 'ఇన్స ల్టింగ్'గా నవ్వుతోందిప్పుడు.

"నేను బాగా ఆలోచించుకున్నాక యీ నిర్ణ యానికి వచ్చాను అరూ! ప్లీజ్ అండర్‌స్టాండ్ మీ నీలో అందం తక్కువని కాదు యూ ఆరే డామ్‌సెల్ నీ దగ్గర నాకు సుఖం లేక కాదు. ఐ కెన్ బెట్ ఫరిట్ . కానీ, వానలో గొడుగు లేకుండానూ, చుర్రుమన్పించే ఎండలో చెప్పులు లేకుండానూ వెళ్ళటం ఎలాంటిదో - మనచుట్టూ సొసైటీని నిర్లక్ష్యం చెయ్యటం అలాంటిది! ఇది నిన్ను వంచించటానికీ, ఆత్మని వంచించుకోవడానికీ చెప్పటం లేదు. జీవితం నీకు తెలీదనికాదు .మనిద్దరికీ తెలీనివి తెల్సుకుందామనే యీ బాధంతా—

"నేను యీ ప్రపంచంలో కొచ్చి ఏంచేశానని ప్రశ్నించుకుంటే "

"స్టాపిట్ అచ్యుతం! నువ్వు నాకు నచ్చజెప్పే వ్యర్థప్రయత్నం చెయ్యక్కర్లా . నేను నిన్ను ఒక్కటే ప్రశ్న వేస్తాను. జవాబు చెప్పు "

"యస్ " అన్నాడు అచ్యుతం సిద్ధమై.

"నీకు మనం ఏకమైన మొదటి రోజు గుర్తుందా?"

అచ్యుతం గతంలోకి తొంగిచూస్తూ— 'ఉంది' అందామని అనలేకపోయేడు. కళ్ళ ముందుదృశ్యకావ్యంలా గతం పరిభ్రమించింది.

చీకటి వెలుగుల మధ్య—మొగలిపువ్వులా నిలబడ్డ అరవింద మాటలు—మెల్లగా మినుకు మినుకుమంటూ కనుపాపల్ని ముద్దాడే నక్షత్ర కాంతుల్లా, మనసు తలుపుల్ని మృదువుగా తడుతున్నాయ్.

నిజమే!

అరవింద్ర మొగలిపువ్వులాంటి మనస్తత్వం గలదే!

అప్పట్లో ఆమె మాటలకి తన పూర్తి మద్దత్తు యిచ్చాడు. ఆమె భావాలని అర్థంచేసు కున్నా నన్నాడు. జీవితాంతం ఆమెతోటే అను బంధాన్ని తెంచుకోనని మనస్పూర్తిగా మాటి

చ్చాడు.

ఇవన్నీ చెయ్యకపోయి వుంటే — తనకు మొగలి రేకల ముళ్ళే గుచ్చుకుని వుండేవి. కమ్మని పరిమళ భరిత జీవితం అందేదికాదు

నిజానికి — యీ క్షణంలో సైతం తను అరవిందకిచ్చిన ప్రతి మాటా, ప్రతి అక్షరం ఆచరణ తప్పకుండా నిలబెట్టుకోవాలనే గట్టి నిర్ణయంతో వున్నాడు.

అరవింద తన మాదిరే అందరూ వుండా లనుకోవటం ఏం సబబు?

"నీ కిష్టమైతే మనం పెళ్ళి చేసుకుందాం"- అనటం ఆమెని గాయపరుస్తుంది. తనక్కూడా అరవిందని భార్యగాకంటే ప్రేయసిగా, ఊహా సుందరిలా, ఆమెతోటి అనుభవం—వెన్నెల రాత్రి స్వప్నంలా, వన్నె తరక్కుండా, పరిమళం వీడకుండా శాశ్వతంగా వుండాలని కోరిక!

ఆమె భార్యగా మారిపోతే — తక్షణం అవన్నీ అదృశ్యమైపోతాయి.

జీవితం 'రొటీను' చక్రంలో యిరుక్కుపోతుంది. అనుభూతి అనుభవంగా మారితే 'థ్రిల్' చచ్చిపోతుంది. కాబట్టి — అరవింద ప్రేయసిగానే వుండిపోవాలి

ఇది ఒక్కరి స్వార్ధం కాదు.

అరవింద స్వార్ధమూ చేరి వుంది గనుక 'వంచన' అన్పించుకోదు.

తను ఎందుకు పెళ్లాడదలచిందీ అరవిందకి వచ్చేలా, మెచ్చేలా చెప్పటం చాతకాలేదు.

తన మనసులో ఏముందో చెప్పటానికి, భాషకి శక్తి చాలటం లేదు.

తనకి ఒక భార్య కావాలి!

ఎందుక్కావాలో చెప్పడానికి ముందు తన యింటి పరిస్థితి చెప్పాలి—

తను అనాధ కాదు!

అయినవాళ్ళకు దూరంగా, హైద్రాబాదు నగరంలో పెద్ద వుద్యోగమే వెలగబెడుతున్న తనకు ఆర్థిక బాధలేమీ లేవు.

ఉన్నదల్లా వెనక బాధలు

ఆ బాధలు ప్రధానంగా — పెళ్ళికెదిగిన చెల్లెళ్ళకి సంబంధించినవి. ఎప్పుడు ఊరెళ్ళినా తల్లీ, తండ్రీ వత్తిడిచేసినా, వేడికోళ్ళు చేసినా చెల్లెళ్ళకి మొగుళ్ళని వెతకమనే! (అక్కడికి నన్నట్లు!)

చెల్లెళ్ళుకూడా తనమీదెంతో నమ్మకంతో ఆశ నింపుకున్న కళ్ళతో, మూగభావాలన్నీ మూక ఉమ్మడిగా కళ్ళతోటే చెప్పేవాళ్ళు.

అప్పుడు ఆ క్షణంలో అరవింద గుర్తుకు వచ్చి—వెన్నులోంచి చలి పుట్టుకొచ్చేది మంచు తుఫానులో చిక్కుకుపోయినట్లూ, ఊబిలోకి దిగిపోతున్నట్లూ అనుభూతి మనసుని ఆక్రమించుకునేది.

అరవిందతో తను జీవితాంతం అవివాహితుడుగా వుండటమే జరిగితే-చెల్లెళ్ళ భవిష్యత్తు నిస్పందేహంగా భయంకరమైపోతుంది. ఎలా- అనే ప్రశ్న తెలివి తక్కువది!

'చివరకి వాళ్ళుకూడా అరవిందలైపోతారేమో!' ననే భయం నోరు తెరిచిన మొసలిలా మీద కెగబ్రాకుతోంది.

"నో నో ఐ కాంట్ దేర్ డూ దట్.."

పరిష్కారం?! పెళ్ళి—ఒక్కటే!

అయితే ఆ పిల్లకి అరవిందకున్నంత అందం వుండకూడదు. ఉంటే—తను అరవిందకిచ్చిన మాట తప్పినవాడుకావచ్చు. అది తనకిష్టంలేదు.

అందుకే అనాకారి అయితే మంచిది!

'కులమింటి కోతి'—యస్ అంతే!

"అరవిందా! అర్థం చేసుకోవూ!"—మనసులోని భావాలు ఆమె మనసులోకి జార్చి, అర్థించాడు అచ్యుతం.

అరవింద అంతా ఓపిగ్గా వింది.

అచ్యుతం చెల్లెళ్ళు తనలా అయిపోకూడదన్న ధ్వని గ్రహించింది.

అందుకు విచారించలేదు.

అచ్యుతం చుట్టూ వున్న పరిస్థితులు తన చుట్టూ లేవు. తన పెళ్ళితో అమ్మకి మనశ్శాంతి కలగటం మినహా మరో ప్రయోజనం లేదు. ఇప్పుడు పెళ్ళిగురించి తను ఆలోచించటం శవానికి వైద్యం చెయ్యటం లాంటిది.

తప్పో, ఒప్పో ఆలోచించే సమయం, అవసరం తనకి లేవు—రావు!

ముళ్ళో, రాళ్ళో, పూలో — యీ దారిలో యింత దూరం ధైర్యంగా నడిచిన పాదాలు, పిరికిగా వెనక్కి నడిచే ప్రసక్తే లేదు!